# తండాలను జీపీలు చేసిన ఘనత కేసీఆర్‌దే..



నర్సంపేటలో వ్యాపారులను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి
- నర్సంపేటను అభివృద్ధి చేసిన పెద్దిని గెలిపించాలి
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న
- ముఖ్యమంత్రి సహకారంతో పంట నష్టపరిహారం ఇప్పించా
- కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- పెద్ది ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

చెన్నారావుపేట, నవంబర్ 26: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజనులకు స్వయం పరిపాలన అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని పుల్లాయబోడుతండాలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలని ఆమె కోరారు. నర్సంపేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాని విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లోని గిరిజనుల కోసం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతి తండాలో సీసీ, బీటీ లింక్ రోడ్లు నిర్మించారని చెప్పారు. అలాగే, ప్రతి తండాకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిచారని గుర్తు చేశారు. పెద్ది గిరిజన పక్షపాతి అని, మరోసారి గెలిపిస్తే గిరిజనబంధు పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

**మరోసారి అవకాశం ఇవ్వాలి : పెద్ది**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మండలంలోని పాపయ్యపేట, అమృతండా, బోజెర్వు, పుల్లాయబోడుతండా, టీక్యాతండా, ధర్మతండా, తిమ్మరాయిన్‌పహాడ్, జోజిపేట, అక్కల్‌చెడ, చెన్నారావుపేట, పాత ముగ్దుంపురంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దికి ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, డప్పుచప్పుళ్ల మధ్య ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దీంతో గ్రామాలన్నీ గులాబీమయమయ్యాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పరుగులు పెడుతున్న అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆరే గ్యారెంటీ అని, ఎలాంటి గ్యారెంటీలు లేని దొంతిని, కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంతి మాధవరెడ్డి ఓట్ల కోసం తప్ప గ్రామాల్లో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తాను నియోజకవర్గంలోని రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని, అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం ఇప్పించానని గుర్తుచేశారు. 50 శాతం సబ్సిడీతో రైతులకు యాంత్రీకరణ పనిముట్లు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ పత్తినాయక్, పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, నాయకులు బాల్నె వెంకన్న, తూటి శ్రీనివాస్, వీరారెడ్డి, రఫీ, జక్క అశోక్, రాంరెడ్డి, కృష్ణచైతన్యరెడ్డి, మురహరి రవి, కొండవీటి పావని–ప్రదీప్‌కుమార్, సమ్మునాయక్, అండ్ర విజయ, కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, కిషన్, రమేశ్, ధరావత్ శ్రీను, మాదాసి కుమారస్వామి, బోడ కల్పన, మజ్జిగ రాంబాబు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలి**

నర్సంపేట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి షాపునను వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ నేతలు చెప్పే మాటలు నమ్మొద్దని, కర్ణాటక రాష్ట్రంలో హామీలను మరిచిపోయారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లివెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినీకిషన్, రాయిడి రవీందర్ రెడ్డి,నల్ల మనోహర్‌రెడ్డి ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తా ..**

నర్సంపేటరూరల్: నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే నర్సంపేటను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ద్వారకపేట 6, 7 వార్డుల నుంచి బీజేపీకి చెందిన 150 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. బీజేపీ నాయకులు చింతం విజయరాణి, కొలిపాక భవాని, ఓరుగంటి అక్షర, ఆవుల అనిత, ఆకుల లావణ్య, మిట్టపల్లి పద్మ, ఆడప రాధమ్మ, ఓరుగంటి అనూష, గుండం కల్పన, పాపని అమల, ఓరుగంటి విజయతోపాటు మరికొన్ని కుటుంబాలను ఆయన బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, నాయకులు కల్యాణ్‌రామ్, పల్నాటి సాంబయ్య, వేల్పుల సురేష్, బోళ్ల స్వామి, మాదాసి శ్రీనివాస్, రాయరాకుల శ్రీను, మంద ప్రకాశ్ పాల్గొన్నారు. అలాగే, మండలంలోని మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎర్రల కరుణాకర్, ఎర్రల నవీన్, బొక్క నరేశ్, అరూరి అలీం, అజ్మీరా చిన్న కొమ్మాలుతోపాటు మరికొంత మందికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మచ్చిక రాజు, ఐలయ్య పాల్గొన్నారు.



నర్సంపేటలో ప్రదర్శన చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



కేఎంసీ మైదానాన్ని పరిశీలిస్తున్న దాస్యం, పోలీసులు

## సభాస్థలిని పరిశీలించిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 26: ఈ నెల 28న కాకతీయ మెడికల్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న కేసీఆర్ సభాస్థలిని ఆదివారం వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించిన పర్యవేక్షకులకు తగిన సూచనలు చేశారు. విభాగాల వారీగా రాష్ట్ర నాయకులు, మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుంచి తరలివచ్చే కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సభావేదికపై ఉన్న సీఎం కేసీఆర్, నాయకులు చివరి వ్యక్తి వరకూ కనిపించేలా స్టేజీని ఎత్తుగా నిర్మించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నవీన్

## బీఆర్‌ఎస్ గెలుపు కోసం తెలంగాణతల్లి దీక్ష

గిర్మాజీపేట, నవంబర్ 26: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం, తూర్పులో నన్నపునేని నరేందర్ గెలుపే లక్ష్యంగా.. వినూత్నంగా బీఆర్‌ఎస్ నాయకుడు గందె నవీన్ 21 రోజుల తెలంగాణతల్లి దీక్షను ఆదివారం చేపట్టారు. ఎన్‌టీఆర్‌నగర్ కాలనీలో గణపతి నవరాత్రులు నిర్వహించే మండపంలో తెలంగాణతల్లి చిత్రపటం ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకనుగుణంగా చుట్టూ బతుకమ్మలు పేర్చి దీక్షా హోమం నిర్వహించారు. తర్వాత తెలంగాణ ఉద్యమకారుడు నీలం రాజ్‌కిశోర్ చేతులమీదుగా 21 మందితో దీక్షా మాలలు వేయించారు.

## ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఖిలావరంగల్, నవంబర్ 26: ఉద్యోగులు విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లో ఆదివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఆమె పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం ఈ నెల 28 వరకు వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఆర్వోలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్వినీ తానాజీ వాకడే, కృష్ణవేణి పాల్గొన్నారు.

**ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ప్రావీణ్య కలెక్టరేట్‌లో అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశ ప్రజలమైన మేము.. దేశంలో సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నెలకొల్పేందుకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, భావప్రకటన స్వేచ్ఛ, సమానత్వం, జాతి ఐక్యత, వ్యక్తి గౌరవం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు మనకు మనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అంగీకరించుకుని, అది శాసనం చేసుకున్నామని, ఇందుకు కట్టుబడి ఉంటామని, సత్యనిష్ట పూర్వకంగా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.



బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

## వైభవంగా జ్వాలాతోరణం

గిర్మాజీపేట, నవంబర్ 26: స్టేషన్‌రోడ్‌లోని కాశీవిశ్వేశ్వరస్వామి (ఆకారపు వారి గుడి) ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భారీగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో జ్వాలాతోరణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రధానార్చకుడు శివకుమార్‌శర్మ ఉత్సవ విగ్రహాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, శివనామస్మరణతో జ్వాలాతోరణం గుండా ప్రవేశం చేయించి సప్తహారతిలైన బిల్వ, నంది, సింహ, త్రిశూల, నాగ, నక్షత్ర, కుంభవాటితో పూజించారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఈవో ఎన్ వెంకట్రావు తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ చైర్మన్ ఆకారపు హరీశ్–స్వాతి దంపతులు, అర్చకులు జగన్మోహన్‌శర్మ, సిబ్బంది వీరన్న, లక్ష్మీ, సాగర్, భక్తులు పాల్గొన్నారు.



గిర్మాజీపేట: ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ



మాట్లాడుతున్న అనిల్ కూర్మాచలం

## తెలంగాణలో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యం

**బీఆర్‌ఎస్ ఎన్నారై విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్**

కరీమాబాద్, నవంబర్ 26: తెలంగాణలో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ఎన్నారైలు పని చేస్తున్నామని బీఆర్‌ఎస్ ఎన్నారై విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం అన్నారు. ఫోర్టురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కు అండగా ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, నేటి తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులను ఓసారి బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. సుమారు 45 దేశాల్లోని ఎన్నారైలు బీఆర్‌ఎస్ గెలుపు కోసం పని చేస్తున్నారన్నారు. సమావేశంలో రత్నాకర్ కరుదుల, వినయ్ ఆకుల, శానబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.